క్లుప్తంగా

కాళహస్తీశ్వరునికి ప్రత్యేక పూజలు



కాళహస్తీశ్వరునికి రుద్రాభిషేకం చేస్తున్న అర్చకుడు



జ్ఞానప్రసూనాంబ దేవి

కురిచేడు: నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరునికి బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయంలోని ఆంజనేయస్వామి, నాగమ్మతల్లి, నాగపడిగలు, నందీశ్వరుడు, ధ్వజ స్తంభాలను పూలతో ప్రత్యేకంగా శివదీక్షాపరులు అలంకరించారు. ఆలయ పూజారి కురిచేటి సుబ్బారావు భక్తులతో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ ఏడాది ఆయురారోగ్యాలు, పాడిపంటలతో సమృద్ధిగా తులతూగాలని భక్తులు ఆకాంక్షించారు. అనంతరం తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

వృద్ధులకు అన్నదానం



వృద్ధాశ్రమంలో అన్నదానం చేసిన యువకులు

కురిచేడు: నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం మండలంలోని పడమరవీరాయపాలెం శ్రీ కరుణా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మండలంలోని ఎస్ఎస్‌పీ అగ్రహారానికి చెందిన వారు అన్నదానం చేశారు. కేసనపల్లి నవీన్, పేరయ్య, జయరావు, ఆరోను, ప్రకాశం, ఏసు, మరియబాబులు వృద్ధులకు అన్నదానం చేసి అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆశ్రమ నిర్వాహకుడు కాశయ్యపాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా సుబ్బారావు



నియామక పత్రాన్ని అందుకుంటున్న పబ్బతి సుబ్బారావు

పెద్దదోర్నాల: మండల ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షుడిపబ్బతి సుబ్బారావు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. బుధవారం ఆర్యవైశ్య కమిటీ సమావేశాన్ని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థారు. సమావేశంలో మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా పబ్బతి సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా సంకా ప్రసన్న, కార్యదర్శిగా వెచ్చా రఘు, జనరల్ సెక్రటరిగా గొంట్లా చలపతి, కోశాధికారిగా పెరుమాళ్ల రామారావులను ఎన్నుకున్నారు. ఎన్నికలను జిల్లా ఆర్యవైశ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ ముర్వల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికల్లో నాగెళ్ల సత్యనారాయణ, వెచ్చా హరగోపాల్, ఆయితా సుబ్బారావు, చీదెళ్ల నారాయణ, రావిక్రింది సుబ్బారావు, రావిక్రింది నరసింహారావు, గ్రంథే రామభద్రారావు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న బైకు

● ఒకరికి గాయాలు



గాయపడిన ప్రసన్నకుమార్

దర్శి: మండలంలోని వెంకటాచలంపల్లి గ్రామం వద్ద ఆటోను బైక్ ఢీకొనడంతో ఒకరికి గాయాలైన సంఘటన బుధవారం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. వెంకటాచలంపల్లి గ్రామానికి చెందిన సన్నిబోయిన ప్రసన్నకుమార్ యాదవ్ ద్విచక్ర వాహనం ఆటోను ఢీకొనటంతో ప్రసన్నకుమార్ కిందపడిపోయి కాలు విరిగి, కన్నుప్రాంతం రక్త గాయమైంది. క్షతగాత్రుడిని మెరుగైన వైద్యం కోసం వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

గొల్లపాలెం బయల్దేరిన రామదండు

కురిచేడు: మండలంలోని కాటంవారిపల్లె నుంచి రామదండు బుధవారం గొల్లపాలెం బయల్దేరింది. రామేశ్వరం నుంచి బయల్దేరిన రామదండు వారం రోజుల క్రితం దర్శి మండలం కొత్తరెడ్డిపాలెం గ్రామానికి చేరుకుని అక్కడి నుంచి నాలుగు రోజుల క్రితం మండలంలోని పేరంబొట్లపాలెం చేరింది. అక్కడి నుంచి రెండు రోజుల క్రితం కాటంవారిపల్లె గ్రామానికి చేరింది. బుధవారం రాత్రి కాటంవారిపల్లె గ్రామం నుంచి గొల్లపాలెం గ్రామానికి సైన్యం చేరింది.

నూతనోత్సాహంతో శుభాకాంక్షలు

● ఎమ్మెల్యేలు బూచేపల్లి, తాటిపర్తికి శుభాకాంక్షల వెల్లువ
● కిక్కిరిసిన దర్శి, వై.పాలెం వైఎస్సార్ సీపీ కార్యాలయాలు



బూచేపల్లి కుటుంబ సభ్యులను గజమాలతో సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి



పెద్దదోర్నాల: ఎమ్మెల్యే తాటిపర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దర్శి: నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డికి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకు బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో పోటీపడ్డారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు జిల్లాలోని పశ్చిమప్రాంత నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దర్శి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పెద్ద సంఖ్యలో నూతనోత్సాహంతో పోటీపడి మరీ శుభాకాంక్షలు తెలిపారు. జై జగన్, జైబూచేపల్లి అంటూ నినదించారు. సాయంత్రం వరకు అభిమానులు పార్టీ కార్యాలయానికి వచ్చి శుభాకంక్షలు తెలుపుతున్నారు. పార్టీ కార్యాలయం జనసంద్రంలా మారింది. ప్రతి కార్యకర్తను, అభిమానిని బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి, నందినిలు ఆప్యాయంగా పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యాలయం వద్ద ట్రాఫిక్‌ను పోలీసులు క్రమబద్ధీకరించారు. కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు తాగునీరు, భోజన ఏర్పాట్లను చేశారు. పార్టీ కన్వీనర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, సీనియర్ నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యే తాటిపర్తికి కూడా..

యర్రగొండపాలెం: నూతన సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభ సందర్భంగా తమ అభిమాన నాయకుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కు ప్రజలు బుధవారం ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే నివాస గృహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ నలుమూలల నుంచి ప్రజలు అశేషంగా తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రజలకు ఉన్న అభిమానం రోజురోజుకూ రెట్టింపు అవుతుందని, ఆ అభిమానంతోనే గ్రామాల నుంచి తరలి వచ్చి తనకు శుభాకాంక్షలు తెలపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కిటకిటలాడిన వీధులు

నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతో పట్టణంలోని పలు వీధులు కిటకిటలాడాయి. ఎన్‌జీవోస్ కాలనీలో నివాసం ఉంటున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, సర్పంచ్ ఆర్. అరుణాబాయి, వివిధ హోదాల్లో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉంటున్న వీధులు రద్దీగా మారాయి. పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన అభిమానులు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎమ్మెల్యే చంద్రశేఖర్ భోజన ఏర్పాట్లు చేశారు.

నూతన సంవత్సర కోలాహలం

పెద్దదోర్నాల: నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. నూతన సంవత్సరంలో అడుగిడుతున్న సమయంలో యువత ఉత్సాహానికి హద్దులు లేవు. మంగళవారం అర్ధరాత్రి 12 గంటలు దాటగానే కేరింతలు కొడుతున్న కుర్రకారు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకోవడంలో మునిగి పోయారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కొంద్దిసేపు ఉత్సవ వాతావరణం నెలకొంది. మండల ప్రజలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ నూతన సంవత్సర వేడులను ఆస్వాదించారు. ఈ సందర్భంగా చేదు, తీపి జ్ఞాపకాల మరిచి నూతన సంవత్సరంలోకి అడుగిడేందుకు మండలంలోని అన్ని గ్రామాల మహిళలు తమదైన శైలిలో రంగు రంగుల ముగ్గులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆనందోత్సహాలతో గ్రామాల్లోని నివాసాల ముందు రంగు రంగు ముగ్గులతో ముస్తాబు చేశారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బుధవారం మండలానికి చెందిన పలు శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండలానికి చెందిన పలు పార్టీల నాయకులు మండల అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యర్రగొండపాలెం తరలి వెళ్లి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ను కలిసి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను వైఎస్సార్ సీపీ మండల పార్టీ కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డితో పాటు పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పుల్లలచెరువు: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని నాయకులు శాసనసభ్యుడు తాటిపర్తి చంద్రశేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని నాయకులు పుస్తకాలు, పెన్నులు, అట్టలు అందజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ వెంకటయ్య, సర్పంచ్‌లు తమ్మినేని సత్యనారాయణరెడ్డి, ఆవుల కోటిరెడ్డి, వెంకటేశ్వరనాయక్, రమణారెడ్డి, యండ్రపల్లి స్వామి, మాజీ సర్పంచ్ రమణారెడ్డి, మాజీ ఎంపీపీ సుబ్బారెడ్డి, మాజీ సహకార బ్యాంక్ డైరెక్టర్ బి.సుబ్బారెడ్డి, నాయకులు ఆవుల మస్తాన్‌రెడ్డి, సీనియర్ ఉమామహేశ్వరెడ్డి, కోటిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ గాలిరెడ్డి, రోసిరెడ్డి, ఎంపీటీసీ రాములు, శ్రీనివాసరెడ్డి, శంకర్‌రెడ్డి, జానారెడ్డి, జక్కి వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణ, చరణ్‌రెడ్డి, పున్నారెడ్డి, శెంబురెడ్డి, వెంగళరెడ్డి, నాసర్ రెడ్డి, వీరారెడ్డి, రవణయ్య, ఆవుల సుబ్బారెడ్డి, ఉన్నగిరి నారాయణ, వెంకటరెడ్డి, పంది చిన్న నాగేశ్వరరావు, నర్సిరెడ్డి, ఆర్యవైశ్య నాయకులు రామదాసు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

త్రిపురాంతకం: మండలంలో యువత ఉత్సాహంగా ఒకరికొకరు శుభాకాంక్షాలు తెలుపుకున్నారు. అధికారులను సిబ్బంది కలిసి పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు శింగారెడ్డి పోలిరెడ్డి, మాజీ ఎంపీపీలు కోట్ల సుబ్బారెడ్డి, ఆళ్ల ఆంజనేయరెడ్డి, తదితరులకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షాలు తెలిపారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ను కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షాలు చెప్పారు. నూతన సంవత్సరం వేడుకల్లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

దొనకొండ: స్థానిక ఎంపీపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నూతన సంవత్సర వేడుకలు బుధవారం జరుపుకున్నారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషకు ప్రజా ప్రతినిధులు, అధికారులు పుష్ప గుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దర్శిలో జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, నూనె వెంకటరెడ్డి, భీమిని వెంకటేశ్వర్లు, కాలూరి రమణయ్య, పత్తికొండ వెంకటసుబ్బయ్య, గొంగటి పోలిరెడ్డి, వీరపనేని చెన్నయ్య, విప్పర్ల సుబ్బయ్య, తమ్మనేని సుబ్బారెడ్డి, పాతకోట కోటిరెడ్డి సునీతా దంపతులు, విప్పర్ల చిన్న మల్లయ్య, వజ్రగిరి సాలోమన్‌రాజు, సయ్యద్ ముజాయిద్, కన్నెధార వెంకట సుబ్బయ్య, తాల్లూరి నగేష్, రామగిరి హుస్సేన్, ఐలూరి శ్రీనివాసరెడ్డి, కందుల వెంకటేశ్వరరెడ్డి, పెసల చిన్న నారాయణరెడ్డి, ఏడుకొండలు, చెన్నుబోయిన గురుమూర్తి, వినుకొండ సుధాకర్, ఐనోలు వెంకటేశ్వర్లు, దుగ్గెంపూడి నాగేశ్వరరావు, గొంగటి పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

తాళ్లూరు: దర్శి ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని వైఎస్సార్ సీపీ మండల నాయకులు బుధవారం మర్యాదపూర్వరంగా కలిసి నూతన సంవత్సర సుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా బీవీఎస్ఆర్ పార్క్ వద్ద వైఎస్సార్ సీపీ క్యాలెండర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి బొకేలు అందజేశారు. ఎంపీపీలు పోశం మధుసూదన్‌రెడ్డి, సుంకర సునీతబ్రహ్మారెడ్డి, ఉషామురళి, వెన్నపూస వెంకటరెడ్డి, సోము దుర్గారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కీసరి రాంభూపాల్‌రెడ్డి, మేడం మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బూచేపల్లి, వెంకాయమ్మ, నందినిలను సత్కరిస్తున్న తాళ్లూరు నాయకులు



వైపాలెం: ఎమ్మెల్యే తాటిపర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు



పుల్లలచెరువు: ఎమ్మెల్యే తాటిపర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



వైపాలెం: అభిమానులతో కిక్కిరిసిన ఎమ్మెల్యే తాటిపర్తి వేదిక



వైపాలెం: భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



దొనకొండ: ఎంపీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపాధ్యాయులు



మాజీ ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డితో వైఎస్సార్ సీపీ నాయకులు

వివిధ సంఘాల క్యాలెండర్‌ల ఆవిష్కరణ



సీఐటీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



సీఐటీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



పుల్లల చెరువు: క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ డీఈవో, ఉపాధ్యాయులు

దర్శి: సీఐటీయూ నియోజకవర్గ నూతన క్యాలెండర్‌ను దర్శి శాసనసభ్యుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి బుధవారం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. సీఐటీయూ సంఘం దేశవ్యాప్తంగా ఉందని, కార్మిక, ఉద్యోగుల, శ్రామిక వర్గానికి అండగా ఉంటూ ప్రజల పక్షాన పోరాడుతోందని, వారి పోరాటాలు నూతన సంవత్సరంలో జయప్రదం కావాలని, ప్రజలంతా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అప్పుడే దేశం అత్యున్నతంగా ఎదుగుతుందని పేర్కొన్నారు. కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ, కర్షక, శ్రామికులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు తాండవ రంగారావు, దర్శి సీఐటీయూ అధ్యక్షుడు షేక్ కాలేబాషా, కార్యదర్శి ఉప్పు నారాయణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ వెన్నపూస వెంటరెడ్డి, ఈమని నాగేశ్వరరావు, చిట్ల ఆదినారాయణ, టీడీపీ దర్శి పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు పాల్గొన్నారు.

కురిచేడు: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ డైరీ, క్యాలెండర్‌ను బుధవారం ఎంఆర్‌సీ ఆవరణలో ఎంఈఓ వస్త్రాంనాయక్, ఎంపీపీ బి. కటేశ్వరమ్మలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ అధ్యక్ష, ,కార్యదర్శులు వి.బాలానాయక్, షేక్ ఖాజారహంతుల్లా, జిల్లా కార్యదర్శి సీహెచ్ శివరామకృష్ణ, సీనియర్ ఉపాధ్యాయులు పచ్చా పూర్ణచంద్రరావు, షేక్ మహబూబ్‌బాషా, మాజీ అధ్యక్షుడు ఎస్‌వీఎల్ సుబ్బారావు, ఏ. వెంకటస్వామి, పి.నరేంద్రబాబు, షేక్ మస్తాన్‌వలి, వీవీ రమణరావు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ఏపీటీఎఫ్ క్యాలెండర్‌ను బుధవారం డిప్యూటీ డీఈవో శామ్యూల్‌జాన్ ఆవిష్కరించారు. అధ్యక్షుడు ఏడుకొండలు ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులను బావిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే దిశగా అడుగులు వేయాలన్నారు. కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, దేశింగ్‌రాజు, కోటయ్య, వెంకటేశ్వర్లునాయక్ పాల్గొన్నారు.

దొనకొండ: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.రమాదేవి సీఐటీయూ క్యాలెండర్‌ను నూతన సంవత్సర సందర్భంగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండల ప్రజలు నూతన సంవత్సరం సుఖ శాంతులతో ఆరోగ్యంగా ఉండాలని కోరారు. సీఐటీయూ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, అధ్యక్షుడు చిన్న నరసింహులు, కె.కిరణ్‌కుమార్, సంతోష్‌కుమార్, రమణయ్య, లైసెన్స్ సర్వేయర్ సీహెచ్ వెంకట్రావు, వీఆర్ఓ సంఘ అధ్యక్షుడు తాళ్ల శివకోటేశ్వరరావు, వీఆర్ఓలు పాల్గొన్నారు.



ఏపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

ఎమ్మెల్యేకు భద్రత కరువు

● కూటమి నాయకుడికి ఎస్కార్ట్

యర్రగొండపాలెం:

నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కు రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారు. ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిని చవిచూసిన కూటమి నాయకుడికి మాత్రం ఎస్కార్ట్, టీడీపీ కార్యాలయం వద్ద ప్రత్యేక పోలీసులను నియమించారు. బుధవారం తమ అభిమాన నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా పోలీసులు నాయకులకు ముఖ్యంగా ఎమ్మెల్యేకు రక్షణ కల్పించాల్సి ఉంది. పోలీసులు పక్షపాతంగా వ్యవహరించడంతో ఆయన తన నివాసం వద్ద ఏర్పాటు చేసుకున్న వేదిక వద్ద, ఆ పరిసరాల్లో ఒక్క పోలీసును కూడా ఏర్పాటు చేయలేదు. కూటమి నాయకుడు మార్కాపురం నుంచి వస్తున్నాడని తెలిసిన పోలీసులు తమ బార్డర్ నుంచి పైలెట్ వెహికల్‌తో వెళ్లి ఆహ్వానం పలికారు. అంతేకాకుండా టీడీపీ కార్యాలయం వద్ద ప్రత్యేక పోలీసులతో భారీ ఎత్తున మోహరింప చేశారు. ఎస్సై పక్షపాత వైఖరి అవలంభిస్తున్నాడని, ఈ చర్య సరైంది కాదని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ విమర్శించారు. ఈ విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు.

కీచక ఉపాధ్యాయుడిపై చర్యలేవి?

● అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంఈఓలపై చర్యలు శూన్యం
● రోజురోజుకూ సన్నగిల్లుతున్న విద్యావ్యవస్థపై విశ్వాసం
● నెలలు గడుస్తున్నా పట్టించుకోని విద్యాశాఖ ఉన్నతాధికారులు

కురిచేడు:

మండల విద్యాశాఖలో ఆరోపణలతో పాటు కీచక గురువులు పెరుగుతున్నారు. వారిపై ప్రజలు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. మండల విద్యావ్యవస్థను గాడిలో పెట్టాల్సిన అధికారులు అవినీతిలో రోజురోజుకూ కూరుకుపోయి ఉపాధ్యాయులను ఇబ్బందులను పెడుతున్నారని కరపత్రం విడుదల చేయటమే కాకుండా ఉపాధ్యాయ సంఘాలు ప్రెస్‌మీట్లు, జిల్లా అధికారులకు వినతిపత్రాలు అందించినా ఇంతవరకు దానిపై ఎటువంటి విచారణ చేయక పోవటం ఆ శాఖ అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. పనిచేసిన చోటల్లా విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయులపై మండలంలోని పడమరనాయుడుపాలెం గ్రామస్తులు ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఆ ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోలేదని, వారితో జిల్లా అధికారులు కుమ్మక్కై వారిని కాపాడేందుకు కొందరు నాయకులతో కలిసి ప్రయత్నాలు చేస్తున్నారనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అధికారుల చర్యలు కూడా లేక పోవడంతో పుకార్లు వాస్తమే అనే నిర్ధారణకు మండల ప్రజలు వస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు నిద్రమత్తు వీడి క్షేత్రస్థాయిలో విచారణ చేసి అధికారులు, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని, లేకుంటే విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శికి, విద్యాశాఖామంత్రికి, ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసేందుకు కొందరు సిద్ధమవుతన్నట్లు విశ్వసనీయ సమాచారం.

వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఏఓ లక్ష్మీనారాయణ

దొనకొండ: రైతులు ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వరి పంట కోతలు ప్రారంభమయ్యాయని, ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని గిట్టుబాటు ధర పొందాలని వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ రైతులకు సూచించారు. ఈ ఏడాది మండలంలో సాగర్ కాలవ కింద 450 ఎకరాలు వరి సాగు చేశారని, ఎకరాకు 30 నుంచి 35 బస్తాల వరకు దిగుబడి వస్తున్నట్లు తెలిపారు. బుధవారం కొచ్చెర్లకోట రైతు సేవా కేంద్రంలో ఆయన రైతులతో సమావేశమయ్యారు. చందవరంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, బహిరంగ మార్కెట్‌లో బస్తా రూ.1500 ఉండగా ప్రభుత్వం రూ.1725లకు నాణ్యత ప్రమాణాలు సరిగా ఉంటే కొనుగోలు చేస్తుందన్నారు. ఇప్పటి వరకు 1648 బస్తాలు వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వరి ధాన్యాన్ని పండించిన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట వ్యవసాయ సిబ్బంది డి.ఈశ్వరరెడ్డి, రైతులు పాల్గొన్నారు.